పత్రికా ప్రకటన

వియంఆర్డిఏ ద్వారా విశాఖ రూపురేఖలు మరుస్తాం

ఏడాది లోగా ప్రొజెక్టులన్నిటిని ముందుకు తీసుకెళ్తాం

వియంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు

వియంఆర్డిఏ, డిసెంబర్ 31: ఉత్తరాంధ్ర మణిహారమైన విశాఖపట్నం రూపు రేఖల్ని ఏడాది లోగా మార్చేస్తామని వియంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పేర్కొన్నారు. మంగళవారం వియంఆర్డిఏ కార్యలయం లో వియంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వియంఆర్డిఏకు చెందిన రూ. 380 కోట్ల విలువైన ప్రొజెక్టులకు శంకుస్థాపన గావించారని, ఇది వుడా చరిత్ర లోనే గొప్పవిషయమని అన్నారు. విశాఖపట్నం అభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, వారి ఆలోచనలకు అనుగుణంగా వియంఆర్డిఏ అడుగులు వేస్తుందని అన్నారు. దృక్పథ ప్రణాళిక పై 3 జిల్లాల ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించడం జరిగిందని, వియంఆర్డిఏ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ ప్రణాళిక తోడ్పడుతుందని తెలిపారు. పరిపాలనా వికేంద్రీకరణ జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, కార్యనిర్వాహక రాజధానిగా విశాఖను ప్రకటించడం స్వాగతిస్తున్నామని అన్నారు.

**సైన్స్ సిటి గా విశాఖ: కమిషనర్ కోటేశ్వర రావు**

విశాఖపట్నం ను సైన్స్ సిటీ గానూ, టూరిజం హబ్ గానూ మార్చుతామని వియంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వర రావు తెలిపారు. వియంఆర్డిఏ ద్వారా ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని, వీటి ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరడమే కాక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, తద్వారా సంబంధిత రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇందు కోసం

5 మాస్టర్ ప్లాన్ రహదారులను త్వరలో ప్రారంభిం చనున్నామని తెలిపారు . యువత లో సైంటిఫిక్ టెంపర్ ను పెంచడానికి వరల్డ్ క్లాస్ నేచురల్ హిస్టరి పార్క్ అండ్ మ్యూజియం ను 88 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశామని అన్నారు. దీనిలో మానవ జీవన పరిణామక్రమం, ఓషణోగ్రఫీ పై అధ్యయనం, పి.హెచ్.డి చేస్తున్న వారికి రిసర్చ్ ఇన్స్టిట్యూట్ తదితర అంశాలతో ఒక నాలెడ్జ్ పార్క్ గా తీర్చిదిద్దనున్నామని పేర్కొన్నారు. అస్ట్రానమి కి సంబంధించి సైంటిఫిక్ సెంటర్ లాగా కైలాసగిరి పై ప్లానిటోరియం ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బీచ్ రోడ్ నందు ఉన్న మ్యూజియం లన్నిటిని ఇంటెగ్రేట్ చేస్తూ ఇంటెగ్రేటెడ్ మ్యూజియం ను విత్ అండర్గ్రౌండ్ పార్కింగ్ తో చేపడుతున్నట్లు వివరించారు. వచ్చే నెల లోగా ముఖ్య మంత్రి శంకుస్థాపన చేసిన ప్రొజెక్టులన్నిటి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఏడాది లోగా దశల వారీగా పూర్తి చేసి కొన్నిటిని ప్రజల ముందుకు తీసుకురావడానికి ప్రణాళికలు వేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి మాస్టర్ ప్లాన్ మార్చ్ 2020 తో ముగుస్తుందని, కొత్త మాస్టర్ ప్లాన్-2041 ముసాయిదా తయారుచేయడం జరిగిందని, రెండు నెలలు పాటు ప్రజల, మేధావుల, ప్రజా ప్రతినిధుల నుండి సలహాలను, సూచనలను తీసుకుని తుది మాస్టర్ ప్లాన్ జూన్-20 కల్లా ప్రకటిస్తామని అన్నారు. ఎన్.ఏ .డి పై వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయని, అవాంతరాలను అధిగమించి ఫిబ్రవరి నాటికల్లా అప్పర్ రోటరీ ని రాకపోకలకు వినియోగంలోనికి తెస్తామని అన్నారు. ఈ సమావేశం లో సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, విభాగధిక్కలు హరిప్రసాద్, సురేశ్, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జారీ: పి.ఆర్.ఓ , వియంఆర్డిఏ